2024 సాధారణ ఎన్నికలకు అధికారులు సిద్ధం

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: 2024 లో జరుగు సాధారణ ఎన్నికలకు అధికారులు సిద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. గురువారం సాయంత్రం 2024 సాధారణ ఎన్నికల కు సంబంధించి చేయవలసిన ఏర్పాట్లపై విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విశాఖపట్నం జిల్లాలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు ఒక సంవత్సర కాలం ఉందని అన్నారు. అసెంబ్లీ మరియు లోక్ సభ ఎన్నికలు జరుగనున్నందున అందుకు అనుగుణంగా ఇప్పటినుండే ఏర్పాట్లు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కొత్త ఓటర్లు నమోదుకు సంబంధించి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని ఆయన తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాలు, ఎన్నికల జాబితా , ఎపిక్ కార్డ్స్ ప్రింటింగ్ మరియు పంపిణీ , ఎన్నికల నిర్వహణ వ్యవస్థ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు ప్రతి అంశంలోనూ అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జరగబోవు సాధారణ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , ఎస్డీసీలు , ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పై కేంద్రమంత్రి ప్రకటనను స్వాగతించిన సిపిఐ



మూడు కమిటీలను రద్దు చేయాలి

విశాఖ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర-విశాఖ: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఇప్పటికిప్పుడు ప్రైవేటీకరిచాలని భావించడం లేదని, ప్రస్తుతం దీనిపై ముందుకెళ్లడం కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ చేసిన ప్రకటనను సిపిఐ స్వాగతిస్తున్నదని విశాఖ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మేస్తామని రెండేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులతో పాటు, సిపిఐ కార్మికవర్గంతో కలిసి పెద్దఎత్తున ఆందోళనకు చేపట్టామన్నారు. 32 ప్రాణత్యాగాలు, 16,500 మంది నిర్వాసితులు.. భూములు త్యాగం చేసిన ఫలితంగా పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ఒక్క అంగుళం కూడా అమ్మనీయబోమని శపథం పలికి సిపిఐ విశాఖ కార్మికవర్గంతో పాటు ప్రజా సంఘాలు, ప్రజలు పెద్దఎత్తున పోరాడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రైవేటీకరణ నుండి వెనుక్కి తగ్గే వరకు పోరాటం కొనసాగిస్తామంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నాయన్నారు. దక్షిణ కొరియాకి చెందిన పోస్కో కంపెనీకీ, అదానీకి అమ్ముతామని పదే పదే చెబుతున్నా, కొనడానికి ఎవ్వరూ విశాఖ ఉక్కు కర్మాగారంలో అడుగు పెట్టలేకపోయారన్నారు. నేడు కేంద్ర మంత్రి స్టీల్‌ప్లాంట్‌ని ప్రైవేటీకరించబోమన్న ప్రకటనను స్వాగతిస్తున్నప్పటికీ ఇది రాజకీయ ప్రయోజనాల కోసమే చేసినట్లుగా భావిస్తున్నామన్నారు. కేంద్రం వేసిన 3 కమిటీలను (ట్రాన్సాక్షన్, లీగల్, ఆస్తుల మదింపు కమిటీలు) తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేసారు. కేంద్రం ఇంకా వెనుక్కి తగ్గకపోతే 2024 సాధారణ ఎన్నికలలో ప్రజలు బీజేపీని ఓడించడం ఖాయమని తెలిపారు.

యథేచ్ఛగా నల్ల ఇసుక దోపిడీ..

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర-భీమిలి : సముద్ర తీర ప్రాంతంలో ఉండే నల్ల ఇసుక దోపిడీ దొంగల అక్రమాలకు గురవుతున్నా సంబంధిత అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరించడం దేనికి సంకేతమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. అతి విలువైన, సహజ సిద్ధమైన నల్ల ఇసుక కొంతమంది అక్రమార్కుల చేతుల్లోకి వెళుతుందని దీనివల్ల పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందనిఅన్నారు. తీరంలో ఇసుకరేణువులు ఉండటం కారణంగా సముద్రం ముందుకు సొచ్చుకు రాకుండా ఉంటుందని, అంతేకాక నల్ల ఇసుక అనేక విలువైన ఖనిజ లవనాలు కలిగి ఉంటుందని అన్నారు. ఇన్ని ఉపాయోగాలు కలిగిన ఇసుక ఇంత దోపిడీకి గురవుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. కోస్తా తీర ప్రాంతంలో విస్తారంగా లభించే అతి విలువైన ఖనిజ సంపద కలిగిన నల్ల ఇసుకపై అధికారులు తగిన పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ఖనిజాలు వెళ్లకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వానికి నష్టం కలిగించే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలకు అధికారులు మౌనం వెనుక అంతరార్థం ఏమిటనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిందని, ఇప్పటికైనా అధికారులు మౌనం వీడి తగినవారిపై చర్యలు తీసుకోవాలని గంటా నూకరాజు అధికారులను కోరారు.

ప్రచారభేరి పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 14 నుండి 30 వరకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచార బేరి కార్యక్రమాల పోస్టర్ను సిపిఐ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, పట్టణ కార్యదర్శి భద్రం,సిపిఎం నాయకులు బాలకృష్ణ, వి.వి శ్రీనివాసరావు, రాజు, సిపిఐ నాయకులు గొర్లే దేముడుబాబు, ఎ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి కన్నబాబు, నరాలసెట్ట సత్యనారాయణ, ఇల్ల రాము, పోతురాజు,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రామానాయుడు స్టూడియో పై జగన్ కన్ను..

స్టూడియోను లే అవుట్ గా మార్పు

మాజీ మంత్రి బండారు ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : స్కాముల్లో జగన్ రెడ్డి ఆరితేరిపోయారని బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం ఉదయం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఫిల్మ్ అవసరాల కోసం విశాఖ లో రామానాయుడు స్టూడియో కి ఎకరా 20 లక్షల చొప్పున 54 ఎకరాలు టీడీపీ హయాంలో ఇచ్చాంఅని, రాజశేఖర రెడ్డి హయాంలో అడ్డుకోవాలని చూసారన్నారు. కాని అది జరగలేదని, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి రామా నాయుడు స్టూడియో స్థలంపై కన్ను పడిందన్నారు. ఇపుడు 17 ఎకరాలు జీవీఎంసీ కమిషనర్ కి పవర్ ఆఫ్ అటార్నీ ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. దగ్గుబాటి సురేష్ జీవీఎంసీ కమిషనర్ కి మార్ట్ గేజ్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అసలు దీని అంతర్యం ఏంటో తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్టూడియో ప్రమోషన్ కిచ్చిన స్థలాన్ని లే అవుట్ ఎలా చేస్తారని, రెండేళ్లుగా ప్రయత్నించి, ఈనెల 10న రిజిస్ట్రేషన్ జరిపించారన్నారు. వెళ్లిపోయే కమిషనర్ ఎలా సంతకం పెట్టారని, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కి సురేష్ బాబు లే అవుట్ పేరిట మార్చి రిజిస్ట్రేషన్ చేయించు కున్నారని మండిపడ్డారు. ఇద్దరిలో ఎవరిది తప్పయితే వారిని అరెస్ట్ చెయ్యాలని, తప్పు చేసిన కమిషనర్ కి ప్రభుత్వం కలెక్టర్ గా ప్రమోషన్ ఇచ్చిందని, జగన్ స్కామ్‌ల్లో ఇదో పెద్ద స్కామ్ అని అన్నారు. ఈ వ్యవహారం పై టీడీపీ న్యాయ పోరాటం చేస్తుందని, బెదిరించి విశాఖలో విలువైన స్థలాలు లాక్కుంటారా అని ప్రశ్నించారు. దేశంలో గొప్ప ధనవంతుడిగా జగన్ పేరు తెచ్చుకున్నాడని, రాష్ట్రంలో నడిచేది ప్రభుత్వమా లేక ఫిష్ మార్కెట్టా అని ఎద్దేవా చేశారు.

791వ రోజుకు చేరుకున్న ఉక్కు రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-కూర్మన్నపాలెం: విశాఖ ఉక్క పరి రక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 791వ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా ఎఫ్ఎండి,, సీఎం ఇ,ప్లాంట్ డిజైన్, ఉక్కు ఆసుపత్రి, ,ఆర్.ఎస్అండ్ ఆర్.ఎస్ విభాగాలు ప్రతినిధులు పాల్గొన్నారు వారిని ఉద్దేశించి పోరాట కమిటీ సభ్యులు డి, ఆదినారాయణ, అయోధ్యరం, నీరుకొండ రామచంద్రరావు. కెవిఎన్ రావు, వరసాల శ్రీనివాసరావు ఎన్ రామారావు, జై మోహన్ కుమార్, పాల్గొని మాట్లాడారు.

కేంద్ర ఉక్కు సహాయ మంత్రి దృష్టికి ఉక్కు ప్రధాన సమస్యలు

విశాలాంధ్ర-కూర్మన్నపాలెం: గురువారం విశాఖ వచ్చిన కేంద్ర ఉక్కు సహాయమంత్రి తో ఉక్కు కార్మిక సంఘాలు ఉక్కు సమస్యలు తీసుకెళ్తున్నట్టు ఉక్కు కార్మిక సంఘాలు పేర్కొన్నాయి. ఈ సమావేశంలో ప్రధానంగా, క్రింది అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. మంత్రిత్వ శాఖ స్టీల్ లో ఉన్న సేయిల్, ఎన్. ఎం. డి సి.ఈఓఐ ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ లో పాల్గొనేటట్టు ఆదేశాలు ఇవ్వాలి, జె. ఎస్. పి ఎల్ , భూషణ్ స్టీల్, ఎస్సార్ వంటి సంస్థలను బిడ్ లోనికి రానివ్వ కుండా నిలుపుదల చేయాలి, తద్వారా మాత్రమే స్టీల్ ప్లాంట్ బ్రాండ్ ఇమేజ్కు దెబ్బ తగలకుండా, మార్కెట్ సేరు వాట పోకుండా ఉంటుంది. స్టీల్ ప్లాంట్ కు గనులు కేటాయించాలని, వర్కింగ్ క్యాపిటల్ పెంచుకోవడానికి బ్యాంకుల ద్వారా రుణాలు కల్పించాలని, సెయిల్ లో వేతన ఒప్పందం జరిగి ఏడాదిన్నర అయ్యిందని ఉక్కు కార్మికులకు త్వరితగతన కొత్త వేతనాలు ఇవ్వాలని కోరుతామన్నారు కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ప్రతినిధులుశ్రీను, వరసా ల బాలకృష్ణ, చలపతి కృష్ణంరాజు వెంకటరావు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతాభావాన్ని చాటిచెప్పేలా సేవలందించాలి

విశాలాంధ్ర -సింహాచలం: సింహాద్రినాథుని చందనయాత్ర(నిజ రూపదర్శనం) దాతల ఏర్పాట్లపై, ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి వి. త్రినాథరావు,. ఈ. ఈ లు శ్రీనివాసరాజు, రాంబాబు, పరిపాలన విభాగం ఏ.ఈ.ఓఎన్. ఆనంద్‌కుమార్ వివిధ స్వచ్ఛందసంస్థలతో గురువారం సమావేశమయ్యారు. కొండకింద ఉన్న విజయరామ స్వామివారి చందనయాత్ర (నిజరూ పదర్శనం) 23న ఆదివారం జరుగనుంది. సమావేశంలో ఈఓ మాట్లాడుతూ భక్తులకు మంచినీరు, మజ్జిగ, పులిహోర, వివిధరకాల ప్రసాదాలు మందులు(పెయిన్ కిల్లర్స్) అందజేయాలన్నారు. అదేవిధంగా దారి పొడవునా భక్తులకు స్వచ్ఛంద సేవా సంస్థలు వారి వారి ఆర్థిక పరిస్థితులకు అనుకూలంగా వివిధ రూపాలలో సేవలు చేయటం ప్రజల్లో ఐక్యతాభావాన్ని చాటి చెచెప్పేలా సేవలందించాలని కోరారు. అదేవిధంగా భక్తులకు తగినంత ప్రసాదాలు , అల్పాహారాలు అందించి ఆహార వృధరికాకుండా చూడమని హితవుపలికారు.

టీటీడీ ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర -ఆనందపురం: ఆనందపురం మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు రౌతు శ్రీను తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డిని ఆనందపురం మండలంలో గడపగడపకు ప్రోగ్రాంలో భాగంగా మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ మండలంలో పలు సమస్యల గురించి ప్రస్తావించారు అనంతరం ఛైర్మన్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంక రాంబాబు, మాజీ ఎం పి టి సి రమణారావు, గుడిలోవ దేవస్థానం ఛైర్మన్ కోరాడ గిరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

గీతం న్యాయ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సాయం

విశాలాంధ్ర-మధురవాడ: అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా నిలిచి వారికి న్యాయ పరమైన సహాయ సహకారాలు అందించడానికిగాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంయుక్తంగా స్థానిక తిమ్మాపురం పరిసర ప్రాంతాలలో గురువారం ఇంటింటికి తిరుగుతూ ఉచిత న్యాయ సహయాన్ని అందించారు. గీతం న్యాయ కళాశాల విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులతో పాటు జిల్లా న్యాయ స్థానం నుంచి సబ్‌జడ్జి బుల్లికృష్ణ పాల్గొని చేపల తిమ్మాపురం గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంత గ్రామస్తులకు ప్రతి శుక్రవారం గీతం న్యాయ కళాశాల ఆధ్వర్యంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు తెలిపారు. కార్యక్రమంలో న్యాయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గొన్న కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ - 20 మంది విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర -పరవాడ: గొన్న కళాశాలలో గురువారం ట్రిజియో టెక్నాలజీస్ సంస్థ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించింది. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో డిప్లమో, బీటెక్‌కు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 20 మందిని సంస్థ ప్రతినిదులు ఎంపిక చేశారు. ట్రిబుల్ఈ, మెకానికల్, సివిల్ బ్రాంచ్‌ల నుంచి ఎంపికైన విద్యార్థులు ఇంజనీరింగ్ హోదాలో రూ.1.6, 2.1, వార్షిక ప్యాకేజీ పొందనున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ గొన్న హేమ చంద్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొవాలన్నారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డా.బి ఓం నమశ్శివాయ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పిఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -యలమంచిలి: మండలంలో ములకలపల్లి గ్రామం నందు గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్) ఫ్యాక్టరీలో మైహోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావు, కుమారి దంపతులు చేతులమీదుగా నిర్వహించబడుతున్న శ్రీశ్రీశ్రీ వ్యూహ లక్ష్మీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి 11వ బ్రహ్మోత్సవములలో భాగంగా గురువారం ఉదయం గం.8 లనుంచి యాగశాలలో ద్వారాతోరణ ధ్వజకుంభ ఆరాధన, ప్రసాద గోష్ఠి, నిత్యారాధన, చతుస్థానార్చన, మూలమంత్ర నిర్వహించారు. రాత్రి 7లకు శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవములో ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వి. హెచ్.చౌదరి తెలియజేసారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ వైస్ చైర్మన్ జూపల్లి వినోద్ కుమార్,భార్గవి చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక పాలనపై ప్రచారభేరి

వామపక్షనేతలు గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర -విశాఖ: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాద విధానాలతో పాలన సాగి స్తోందని సీపీఐ, సిపిఎం నాయకులు అల్లు బాబురావు, ఆర్ఎస్ఎన్ మూర్తి విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల ప్రజా వ్యతిరేకపాలనపై ప్రచారం భేరి గోడ పత్రికను గురువారం సిపిఐ కార్యాలయం, జిఆర్ భవనం లో వామపక్ష నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 నుంచి 30 వరకు సిపిఐ, సిపిఎం ఉమ్మడిగా పాదయాత్ర లు నిర్వహిస్తామన్నారు. దేశంలో, రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని అన్నారు. ప్రత్యేక హోదా, విభన హామీలు, విశాఖ ఉక్కు, పోలవరం, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాజధాని నిర్మాణం, వెనకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకపోవడం వంటి ప్రధాన అంశాలను ప్రజలకు కర పత్రాల ద్వారా వివరిస్తామన్నారు. విశాఖలో రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం, నగరంలో గాజువాక, మద్దిలపాలెం, హనుమంతువాక, పిఎం పాలెంలలో పై వంతెనల నిర్మాణాలు, కె జి హెచ్, విమ్స్‌లకు తగినన్ని నిధులు ఇచ్చి బలోపేతం చెయ్యాలని, ఇటువంటి సమస్యలను పరిష్కరించాలని ప్రచారం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వామపక్షనేతలు రవ్వ నరసింగరావు, కానూరి రాంబాబు, ఎస్ అప్పల నాయుడు, మోర అప్పలరాజు, నూలు ఆదినారాయణ, ఎం సత్యారావు, పి లక్ష్మణరావు, అల్లం గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

గాజువాక: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం నుంచి ఈ నెల 30 వరకు ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీఐ, సిపిఎం పార్టీల నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, ఎం.రాం బాబు తెలిపారు. గురువారం గాజువాక సిపిఎం కార్యాలయం లో వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రచార భేరి గోడ పత్రికల ను ఆవిష్కరించారు. విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వామ పక్ష పార్టీలు ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న దన్నారు .ఈ ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో వామ పక్ష పార్టీల నాయకులు శ్రీనివాసరాజు, జి.ఆనంద్, కె.అచ్యుత రావు, తాండ్ర కనక రాజు, అప్పారీ విష్ణుమూర్తి, వై. లక్ష్మణ్ రావు, బి.గురప్ప, ఏ.లోకేష్, హసన్ పాల్గొన్నారు.

పెందుర్తి : కేంద్రంలో మోడీ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ప్రజల్లోకి తీసుకెల్లాలనే లక్ష్యంతో ఈ నెల 14 నుండి 30 వరకు చేపట్టనున్న ప్రచార భేరీ గోడ పత్రికను సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఆర్.శ్రీనివాసరావు, సమితి సభ్యులు వై.రాంబాబు గురువారం ఉదయం ఆవిష్కరించారు. జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ సమీపం లోని భగత్ సింగ్‌భవన్‌లో ప్రచార భేరీ పోస్టరును ఆవిష్కరించి మోదీ, అమిత్‌షా అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వారు తూర్పార బట్టారు. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా ఆదానీ, అంబానీలకు కట్టబెట్టడమే కాకుండా ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేదిస్తున్నారని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం ప్రజాకంతకవిధానాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం నింపేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. మేధావులు, విద్యావంతులు ప్రజాస్వామ్యవాదులు ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో సిపిఐ నాయుకులు నారాయణరావు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



కె.కోటపాడు: స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏప్రిల్ 14 నుండి 30 వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రచారబేరి గొడ పత్రిక విడుదల చేసారు..ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం - దేశాన్ని కాపాడుకుందాం అంటూ ప్రచార బేరి నిర్వహించడం జరుగుతుందని సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేముడు బాబు తెలిపారు. ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజలను చైతన్య పరచడం గ్రూప్ మీటింగ్ ద్వారా ప్రజలను సమీకరించి చైతన్యపరుస్తామన్నారు. బిజెపి మతోన్మాద, కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలు తిప్పికొట్టాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఉద్యమించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని తెలిపారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాసి, పి,యం పార్టీ జిల్లా నాయకులు గండి నాయుడు బాబు సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకులు ఎర్ర దేవుడు, వ నము సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ : నరేంద్ర మోడీ హటావో దేశ్ కీ బచావో నినాదం తో దేశవ్యాప్తంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీల అధ్యర్యంలో కేంద్రంలో ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టేందుకు 14 నుంచి 30 వి తేదీ వరకు ప్రచారం భేరీ నిర్వహిస్తున్నట్టు సిపిఐ, సిపిఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను మాధవధార 48 బస్టాప్ జంక్షన్ వద్ద నిర్వహించారు. కరపత్రాలు, వివిధ కళా రూపాల ద్వారా ప్రజలను చైతన్య పరచడానికి భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజు 14న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్, సిపిఐ ఉత్తర నియోజకవర్గం సహాయ కార్యదర్శి నెయ్యిల నాగభూషణరావు, సి.పి.ఎం. జిల్లా నాయకులు నాయన బాబు, మాధవధార డివిజన్ సెక్రెటరీ సనపల రాంగోపాల్, సంతోష్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: పశ్చిమ నియోజకవర్గం పరిధిలోగల మల్కాపురం గ్రామ మండలలో ప్రచార బేరి గోడ పత్రికను పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటింటా సిపిఐ సిపిఎం ప్రచార యాత్ర జరుగుతుందని, ఈ యాత్రలో వామ పక్ష పార్టీల కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని కోరారు. పాదయాత్రలను ప్రచార సభలను జయప్రదం చేయండని.. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతితో ప్రారం భమై మేడే వరకు సాగే ప్రసార ఉద్యమానికి తోడ్పడండి దేశ సమైక్యత సమగ్రత రాజ్యాంగ విలువల పరిరక్షణ రాష్ట్రా నికి ప్రత్యేక హెూదా విభజన హామీ రాములు విశాఖ ఉక్కు పరిరక్షణ కార్పొరేట్ దోపిడీకి చెల్లి సిటి రాష్ట్ర అభివృద్ధి సామాన్య ప్రజల రక్షణ ప్రధాన కర్తవ్యం పాదయాత్రలు ప్రచార సభలలో ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు సీనియర్ నాయకులు నూనెల సూరిబాబు గారు బి.సత్యనారాయణ బి వలసన్న జి రామకృష్ణ బిహరినాథ్ మధుసూదన్ రావు కనకేశ్వరరావు రామకృష్ణ పోతిన రాము పాల్గొన్నారు.

విశాఖ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ నెల 14 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా డోర్ టు డోర్ కరపత్రాలు పంపిణీ జరుగుతుందని సిపిఐ తూర్పు నియోజకవర్గ కార్యదర్శి షేక్ రెహమాన్, సిపిఎం అరిలోవ కార్యదర్శి వి. ఎస్.కుమార్ చెప్పారు. ఆరిలోవ అంబేద్కర్ జంక్షన్ వద్ద సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ భావజాలంతో మనువాదాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, ప్రశ్నించే వారి గొంతు నొక్కుతూ జైలుకు పంపిస్తున్నారని విమర్శించారు. విభజన చట్టంలో హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కె. లక్ష్మణరావు, ఏ దేవుడమ్మ, సిహెచ్. కాసుబాబు, కె.రమణ సిపిఎం నుంచి కె. సత్యనారాయణ, ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కిడారి ఏకపక్ష నిర్ణయాలకు బ్రష్టు పడుతున్న టిడిపి

- నేనే రాజు నేనే మంత్రి తరహాలో కిడారి వ్యవహార శైలి

- రాజీనామాలకు సిద్ధమవుతున్న కీలక నేతలు

- అధిష్టానం జోక్యం చేసుకోకపోతే భారీ నష్టం తప్పదు



విశాలాంధ్ర-అరకులోయ: అల్లూరి సీతారామరాజు అరకులోయ శాసనసభ నియోజకవర్గ కేంద్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ బావుటా ఎగురవేసి టిడిపిని పూర్వ వైభవం తీసుకువస్తుందని పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు ఇప్పటివరకు భావిస్తూ వస్తున్నారు. అయితే మాజీ మంత్రి అరకులోయ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కిడారి శ్రావణ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలతో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం రాకపోగా తిరోగమనలో పయనిస్తుందని అభిమానులు, నాయకులు, కార్యకర్తలు మదన పడుతున్నారు. నియోజకవర్గం లో కిడారి శ్రావణ్ కుమార్ వివిధ పార్టీ కార్యక్రమాల కోసం ఎప్పుడు పర్యటించిన కొందరికే ప్రాధ్యానత ఇస్తూ మరికొందరిని విస్మరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ జూమ్ కార్యక్రమాలు చేపడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వస్తున్నారు. అయితే అరకు నియోజకవర్గంలో మాత్రం టిడిపి అధినేత సూచనలు సలహాలు పిలుపులను కిడారి శ్రావణ్ కుమార్ ఏమాత్రం పట్టించుకోవడంలేదని వాదన స్వయంగా ఆ పార్టీ నేతల నుండి వినిపిస్తుంది. కిడారి శ్రావణ్ వివిధ కేసులలో సంబంధం ఉన్న వ్యక్తులను, తరచు తగాదాలకు దౌర్జన్యాలకు పాల్పడే వారిని దగ్గరకు చేర్చుకొని వారితోనే కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ జెండా మోసి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న సీనియర్లు నాయకులను కార్యకర్తలను పక్కన పెడుతున్నారని పలువురు లోలోపల మదనపడుతూ తమ పార్టీ సన్నిహితుల వద్ద ఎప్పటికప్పుడు వాపోవడం ఈ ప్రాంతంలో కనిపిస్తుంది. ఒకపక్క వర్గాలు వీడి సమైక్యంగా పనిచేసే టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధికారం చేపట్టాలని అధినేతతో పాటు ముఖ్య నాయకులు మాజీ సీనియర్ మంత్రులు కీలక నేతలు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే వస్తున్న ఎందుకు ఈయనలో మార్పు రావడంలేదని అరకు నియోజకవర్గ పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయదుంధుబి మ్రోగించడమే కాక వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో పనిచేయడానికి ఉత్తేజాన్ని ఇచ్చాయని నియోజకవర్గ టిడిపి శ్రేణులు అంటున్నాయి. అయితే ఇటువంటి తరుణంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు వలన తన ఇష్ట ధోరణి వలన అరకు నియోజకవర్గంలో పార్టీకి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలుగుదేశం పార్టీ అభిమానులు పలువురు నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. కష్టపడి పార్టీ బలోపేతానికి ఇష్టపడి పనిచేసే నాయకులు కార్యకర్తలు ఈయనకు అక్కర్లేదా..? అంటూ ప్రశ్నల వర్షం కురిపి స్తున్నారు. కిడారి శ్రావణ్ కుమార్ తీరుతో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గంలో బ్రష్టు పడుతుందన్న భయం ప్రతి టిడిపి నేతను వెంటాడుతుంది. దీంతో కొంతమంది కీలక నేతలు అలక పానుపులో ఉన్నట్లు తెలుస్తుంది వీరంతా అప్పుడప్పుడు సమావేశాలు అవుతూ భవిష్యత్ నిర్ణయానికి సిద్ధం అవుతున్నట్లు కూడా తెలుస్తుంది. కిడారి శ్రావణ్ కుమార్ పనితీరు ఈ విధంగానే ఉంటే పార్టీకి దూరం కాక తప్పదని వేరే పార్టీలో చేరక తప్పదని వారంతా చర్చించుకున్నట్లు కూడా సమాచారం. కీలక నేతలు పార్టీకి దూరమవుతే ఆ ప్రభావం వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ఉంటుందో తెలియంది కాదని పార్టీ శ్రేణులు అంటున్నాయి.కిడారి శ్రావణ్ కుమార్ వలన పార్టీకి నష్టం వస్తే అదే ఎంతోమంది అభిమానులను నేతలను కార్యకర్తలను కార్యకర్తల మనుషులను గాయపరుస్తుందని వారంతా చెప్పుకుంటున్నారు. అధిష్టాన నిర్ణయాలను పక్కనపెట్టి తానే రాజు మంత్రి అన్న రీతిలో వ్యవహరిస్తే వ్యక్తిగతంగా కిడారి లాభం పొందవచ్చునేమోగానీ పార్టీ పరంగా మాత్రం తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఇప్పటికైనా శ్రావణ్ కుమార్ కొద్ది నెలల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తన ఏకపక్ష నిర్ణయాలను మానుకొని కేసులతో వివాదాలతో తగాదాలతో సంబంధం ఉన్న వ్యక్తులను దూరం పెట్టి పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేసే వారిని దగ్గరికి చేర్చుకోవాలని నియోజకవర్గానికి చెందిన సీనియర్ టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు చెబుతున్నారు. లేనిపక్షంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అరకులోయ నియోజకవర్గంలో తిరిగి వైసీపీ జెండా రెప రెపల లాడడం ఖాయమని టిడిపి అభిమానులు నిరాశ నిస్పృహలతోప్పదని పార్టీ శ్రేణులు ఉంటున్నాయి. మరి అరకు నియోజకవర్గంలో కిడారి శ్రావణ్ పనితీరు వలన చోటు చేసుకుంటున్న పరిణామాలపై టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఎటువంటి చర్యలు చేపడతారు వేచి చూడాల్సి ఉంది.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA, Visakhapatnam invites the following tenders (2nd, 3rd, 4th & 5th Call) on "e" Procurement Platform for 15 Nos. of Works with a Total ECV of Rs. 1190.21 Lakhs with Last date on 20-04-2023 to 21-04-2023, 3.30 pm

For Further details is logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

రేఖా నెం. 18/2023/తే.12.04.2023ది గ్రామపంచాయితీ కార్యాలయము, ఎస్.రాయవరం

బహిరంగ వేలం ప్రకటన

అనకాపల్లి జిల్లా, యస్.రాయవరం మండలము, యస్.రాయవరం గ్రామపంచాయితీకి సంబంధించి యీ దిగువ షెడ్యూలు-1 నందు వివరించిన పనులకు సీల్డ్ టెండరును **తే18.04, 2023** మంగళవారం ఉదయం **గం.11.00**ని.ల నుండి మధ్యాహ్నం **గం.01.00**ని.ల వరకు యస్.రాయవరం గ్రామపంచాయితీ కార్యాలయమునందు పంచాయితీ కార్యదర్శి వారిచే గానీ లేక వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం గం.02.00లకు అప్పటికి హాజరుగా ఉన్న టెండరు. దారుల సమక్షమున తెరువబడును. ఆసక్తికలవారు షెడ్యూలు నందలి పనులకు ఎదురుగా చూపబడిన టెండరు ధరావత్తును గ్రామపంచాయితీ కార్యాలయంలో చెల్లించి రశీదు పొంది సదరు ఒరిజినల్ రశీదును టెండరు షెడ్యూలుకి జతచేసి సీలు వేసిన టెండర్లను దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు పరిగణలోనికి తీసుకోనబడవు. టీజుల కేటాయింపులను గ్రామపంచాయితీ ఆమోదమునకు లోబడి ఖరారు చేయబడును.

షెడ్యూలు-II నందలి వివరించిన బహిరంగ వేలంను **తే18.04.2023 ది** మంగళవారం మధ్యాహ్నం **గం.02.30**ని.ల నుండి యస్.రాయవరం గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద శ్రీ విస్తరణాధికారి (పి.ఆర్.ఓఆర్.డి) వారి సమక్షమున పంచాయితీ. కార్యదర్శి వారిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ నిర్వహించబడును. ఆసక్తి గలవారు షెడ్యూలు-II నందలి పనికి ఎదురుగా చూపబడిన ధరావత్తును పాట కాలమందు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. షెడ్యూలు-II నందలి క్రమ సంఖ్య 01కి. సంబంధించి రోజువారీ మార్కెట్టులో 2023-24 ఆర్థిక సంవత్సరమునకు ఆశీలు రుసుములు వసూలు చేసుకొను హక్కు పొందుటకు **తే01.01.2023ది** తదుపరి శ్రీ మండల తాహసీల్దార్ వారు మంజూరు చేసిన **రూ.1,00,000/-**లు మోతుబరి ధృవపత్రం దాఖలు చేసి పాటలో పాల్గొనవచ్చును. మోతుబరి ధృవపత్రం లేనివారు అదనపు ధరావత్తుగా **రూ.50,000/-**లు నగదును పాటకాలమందు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. క్రమ సంఖ్య 02కి నుండి 05 వరకు షెడ్యూలు నందు ఎదురుగా చూపబడిన టెండరు ధరావత్తును గ్రామపంచాయితీ కార్యాలయంలో పాట కాలంనకు ముందుగా చెల్లించి రశీదు పొందవలెను. చట్ట ప్రకారం వేలం పాటలు పాడుటకు అనర్హులు అయినటువంటి వారు వేలం పాటలో పాల్గొనరాదు. క్రమసంఖ్య 1 రోజువారి మార్కెట్టు లీజు **2023-24** ఆర్థిక సంవత్సరం వరకు పొందు లీజులుకు హెచ్చు పాట మొత్తములో పాటకాలమందు చెల్లించిన ధరావత్తు మినహా పాట మొత్తం వెంటనే చెల్లించి లీజు హక్కు పొందవలసి యుండును. నిబంధనలు మేరకు స్టాంపు డ్యూటీ చెల్లించి అగ్రిమెంట్లు వ్రాసి ఇవ్వవలసియుండును. ఈ విధంగా చేసిన వారి పాట మాత్రమే ఖరారు చేయబడును. ఏ విధమైన కారణం చూపకనే షెడ్యూలు-I మరియు II నందలి టెండర్లను మరియు బహిరంగ వేలం పాటలను వాయిదా వేయుటకు గానీ, రద్దు పర్చుటకు గానీ పంచాయితీ కార్యదర్శి వారికి అధికారం కలదు. ఇందు పై వివరములకు ఎటువంటి సందేహాలు యున్ననూ యీ కార్యాలయం పని దినములలో పని వేళలలో వచ్చి పంచాయితీ కార్యదర్శి వారిని అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు-I

వ.నెం.	టెండరు వివరము	ధరావత్తు మొత్తం
1	గ్రామపంచాయితీ ఏరియాలలో ప్రజారోగ్య పారిశుద్ధ్య పనులు 2023-24 ఆ. సం.లో నిర్వహణకు అవసరమగు లేబరును సరఫరా చేయుటకు మనిషికి 18, నెల 14 రేటు	500/-
2.	గ్రామ పంచాయితీ పంచాయితీ పరిధిలో గల విద్యుత్ వీధి లైట్లు పనులు 2023-24 ఆ సం.లో నిర్వహణకు అవసరమగు లేబరును సరఫరా చేయుటకు మనిషికి 1కి, నెల 1కి రేటు	200/-
3.	గ్రామపంచాయితీ పంచాయితీ పరిధిలో గల మంచినీటి స్కీములు మరియు వీధి కుళాయిలు పనులు 2023-24 ఆ. సం.లో నిర్వహణకు అవసరమగు లేబరును సరఫరా చేయుటకు మనిషికి 1కి నెల 1కి రేటు	200/-
4.	యస్.రాయవరం గ్రామపంచాయితీకి 2023-24 ఆర్థిక సంనకు పారిశుద్ధ్య పనులు నిర్వహణకు అవసరమగు మందులు ఫినాయిల్, బ్లీచింగ్ పౌడిసున్నం, యం.ఎల్. ఆయిల్ వగైరాలు మరియు నిర్వహణ సామగ్రి సరఫరా చేయుటకు	1,000/-
5.	యస్.రాయవరం గ్రామపంచాయితీకి 2023-24 ఆర్థిక సంకు అవసరమైన మంచినీటి సరఫరా పైపులైన్లు మరియు వీధికుళాయిలు నిర్వహణ సామగ్రి సరఫరా చేయుటకు	1,000/-

షెడ్యూలు-I

వ.నెం.	బహిరంగ వేలం పాట వివరము	ధరావత్తు మొత్తం
1	గ్రామపంచాయితీకి సంబంధించిన రోజువారి మార్కెట్టు నందలి ఆశీలు రుసుములు వసూలు చేసుకొనుటకు 2023-24 ఆ.సం.లో లీజు హక్కు పొందుటకు	5,000/-
2	యెస్.గ్రామపంచాయితీ కార్యాలయమునందు పాటకాలము వరకు నిల్వవున్న పాత అనుప సామగ్రిని విక్రయించుటకు	2,000/-
3	యస్.గ్రామపంచాయితీ కార్యాలయమునందు పాటకాలము వరకు నిల్వవున్న పాత న్యూస్ పేపర్ విక్రయించుటకు	500/-
4	యస్.గ్రామపంచాయితీ పరిధిలో కొబ్బరిచెట్ల ఫలసాయంను పొందుటకు లీజు హక్కు కేటాయించుటకు 301.04.2023 ది నుండి 3[illegible].03.2024 వరకు అనగా 2023-24 ఆ. సం. మునుకు లీజులు కేటాయించుటకు	2,000/-
5	యస్ . గ్రామపంచాయితీ పరిధిలో చేపల మార్కెట్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నందలి 04 షాపులను లీజు హక్కు కేటాయించుటకు 01.04.2023 ది నుండి 31.03.2024ది వరకు అనగా 2023-24 ఆ. సం. మునుకు లీజులు కేటాయించుటకు	15,000/-

గమనిక : 1. షెడ్యూలు-I నందలి గల 1 నుండి 3 వరకు గల పనులకు సదరు పనులలో ప్రావీణ్యం గల వారిని మాత్రమే వినియోగించుకొన గల వారమనియు సదరు పనులను పంచాయితీ కార్యదర్శి వారి పర్యవేక్షణలో పంచాయితీ కార్యదర్శి వారి సూచనలు మేరకు నిర్వహించవలసి యుండునని మరియు అందుకు చెల్లించవలసిన లేబర్ పేమెంట్లును శ్రీ జిల్లా కలెక్టర్ (పం.ఎ.), అనకాపల్లి వారి అనుమతులకు లోబడి గ్రామపంచాయితీ నగదు నిల్వలు ననుసరించి %జఫీమా% బిల్లు ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ అకౌంటు ద్వారా చెల్లించబడును.

(సం)/- ఎ.లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, ఎస్.రాయవరం

రోణంకి గోపాల క్రిష్ణ సేవలు మార్గదర్శకం

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-పాడేరు: గిరిజనాభివృద్ధికి నిబద్ధతతో విధులు నిర్వహించిన ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ సేవలు మార్గదర్శకమని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఐటిడి పిఓ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై అమరావతిలోని ల్యాండ్ సర్వే. సెటిల్మెంట్ విభాగానికి గోపాలక్రిష్ణ, సతీమణి మయూరి లకు గురు వారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసి ఆత్మీయ వీడ్కోలు సన్మానసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు జిల్లాకు ప్రభుత్వ కార్యాలయాలు, కలెక్టర్ కార్యాలయం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారన్నారు. ఏడాది నుండి చక్కని సహకారం అందిస్తున్నారని చెప్పారు. వివిధ శాఖల అధికారులు ఐటిడి ఏ పి ఓకు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో చక్కని సహకారం అందిస్తున్నారని దానిని కొనసాగించాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు మట్లాడుతూ గోపాలక్రిష్ణ ఐటిడిఏ పిఓ గా చెరగని ముద్ర వేసారని అన్నారు. ఐటిడిఏ పి.ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ రోణంకి గోపాలక్రిష్ణలో అరుదైన నాయకత్వ లక్షణాలు ఉన్నాయని ప్రశంసించారు. బదిలీపై అమరావతిలోని ల్యాండ్ సర్వే సెటిల్మెంట్ విభాగానికి అదనపు సంచాలకులుగా వెళుతున్న రోణంకి గోపాలక్రిష్ణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పనిచేయడం గిరిజనులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తానని చెప్పారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు శాలువాలు కప్పి సన్మానించారు.ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి ఎస్ ప్రభాకరరావు, ఎం. వేంకటేశ్వరరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డి వి ఆర్ ఎం రాజు, కె. వేణుగోపాల్, పంచాయతీ రాజ్ ఇ ఇ కొండయ్య పడాల్, ఎస్ డిసి వి.వి.ఎస్. శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, పి.హెచ్ ఓ అశోక్, రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు గంగరాజు, గోపాల క్రిష్ణ సేవలను కొనియాడారు.ఈ కార్య క్రమంలో వివిద శాఖల అధికారులు, ఐటిడిఏ, వెలుగు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా

విశాలాంధ్ర-పాడేరు: మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని కాపాడదాం అని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు పిలుపు నిచ్చారు.గురువారం కొత్త పాడేరు గ్రామంలో బీజేపీ పార్టీ అభిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్త పాడేరు గ్రామంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు కలిసి 100 మొక్కలను నాటారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణం కాపాడు కోవడానికి తన వంతుగా బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లల పుట్టినరోజు లు, తదితర సందర్భం లో మొక్కలు నాటి సంరక్షణ చేపడితే ప్రతి గ్రామం ఉద్యానవనం గా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జ్ కురుసా రాజారావు, గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణా, మండల ఉపాధ్యక్షులు దూరు గంగాధర్,280 బూత్ అధ్యక్షులు పాంగి ఈశ్వరరావు,281 బూత్ కార్యదర్శి కీల్లో రమేష్ నాయుడు,సభ్యులు గంగపూజరి సింహాచలం, పాంగి విజయ, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర -మాకవరపాలెం: మాకవరపాలెం మండలం బుచ్చన్నపాలెంలో కరెంట్ షాక్ తగిలి ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడినట్లు ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. ముసుదుపాలెం గ్రామానికి చెందిన కన్నబాబుతో పాటు మరొక వ్యక్తి బుచ్చన్నపాలెంలో ఇంటి నిర్మాణ పనులకు వెళ్లారు. విద్యుత్ షాక్ తగలడంతో కన్నబాబు అక్కడికక్కడే మృతి చెందగా ఆయనతో వెళ్లిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతనిని 108లో నర్సీపట్నం తరలించినట్లు ఎస్సై తెలిపారు.

మట్టిని తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు సీజ్

విశాలాంధ్ర -మాకవరపాలెం: అనుమ తులు లేకుండా ప్రభుత్వ చెరువులు అర్ధరాత్రి మట్టి తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు మాకవర పాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామన్నపాలెం ప్రభుత్వ చెరువులో అర్ధరాత్రి మట్టి తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేసి ఐదు ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేశామని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు.

పిడుగుపాటుకు జియో ట్రాన్స్ఫార్మర్ లో మంటలు

మరమ్మతులు చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది.

విశాలాంధ్ర-జీకే వీధి: అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం, రింతాడ పంచాయతీ దుచ్చరపాలెం గ్రామంలో గత రెండు రోజులు క్రితం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఆ ఉరుములు, మెరుపులకు తోడు పిడుగుపాటుకు జియోటవర్ కు చెందిన ట్రాన్స్ఫార్మర్ లో మంటలు చెలరేగి మాడిపోయింది. దాని కారణంగా గడచిన రెండు రోజులుగా జియో సేవలకు అంతరాయం ఏర్పడింది. అప్రమత్తమైన విద్యుత్ శాఖ మాడిపోయిన ట్రాన్సుర్ ని తొలగించి మరో ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేశారు. దీంతో యధావిధిగా జియో సేవలను పునరుద్ధరించడంతో చుట్టుపక్కల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్,,లైన్ మేన్ నారాయణ మూర్తి,సిబ్బంది,జియో సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 132వ జయంతిని వాడవాడల ఘనంగా నిర్వహించండి

విశాలాంధ్ర-మల్కాపురం: 63వ వార్డు కాకరలోవ జంక్షన్ లో 2023 ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని వాడవాడల ఘనంగా నిర్వహించండని డిహెచ్‌పిఎస్ దళిత హక్కుల పోరాట సమితి పిలుపునిచ్చింది అనంతరం విశాఖ జిల్లా కార్యదర్శి గుడాల రాంబాబు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ మన లక్ష్యముగా సాగుదాం కదలిరండి 1950 జనవరి 26న భారతదేశంలో బ్రిటిష్ పాలకుల వలస సంఖ్యల నుండి స్వేచ్ఛ పొందినము స్వాతంత్ర సమరయోధులు కన్న కలలకు ఆశయాలకు అనుగుణంగా స్వేచ్ఛ స్వతంత్రం సమానత్వం సహోదరత్వం దిశగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగ మౌలిక సూత్రాలను ఆచరించి అలాంటి మహానుభావుడు రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ జయంతోత్సవాలను పారిశ్రామిక ప్రాంతంలో కాకరలోవా సొంతలోవఅంబేద్కర్ నగరతెలుగుదేశం కాలనీ సిద్ధార్థ కాలనీ ప్రకాష్ నగర్పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తరట్ల కామేశ్వరరావు బి వెంకట్రావు వై కనకేశ్వరరావు మరియు సురేష్ రమణ తదితరులు పాల్గొన్నారు.

డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరగాలి

ఆదివాసీ జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర

విశాలాంధ్ర-పాడేరు: ఈనెల 14న పాడేరు మండలకేంద్రం లో పాత బస్టాండ్ కూడలి వద్ద భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఘనంగా జరుపుకోవాలని లిఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీలి జిల్లా కన్వీనర్ రామరావు దొర పిలుపునిచ్చారు. అలాగే ఒక్క రోజు అయ్యా మండల కేంద్రలో అంబేద్కర్ విగ్రహల దగ్గర లిమహాదీక్షలి కార్యక్రమం నిర్వహించలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత యువకులు,విద్యార్థులు మహిళలు, ఈ చుట్టుపక్కల గ్రామాల నుంచి చాలామంది ఈ దీక్షకు పాల్గొనడానికి వస్తున్నారని అన్నారు. మోదకొండమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని.అలాగే అరకు,చింతపల్లి జిమాడుగులలో జాతరలు జరపడానికి ప్రధానంగా ఉద్యోగుల దగ్గర విరాళాలు అడుగుతున్నారని (సేకరిస్తున్నారు).జేఏసీ ఏమంటుందంటే ఆదివాసి ప్రజల కోసం,జాతి కోసం,జాతి సమస్యల కోసం నిరంతరం పోరాడే జేఏసీ కి విరాళాలు (డబ్బులు)ఇవ్వాలని, ఆదివాసి ఉద్యోగిని ఉద్యోగులకు,వివిధ శాఖలు ఉద్యోగులకు.జేఏసీ విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. మీ తోటి ఉద్యోగి అయిన లిలోచ్చలి రామకృష్ణ మాస్టారులి చింతపల్లిలో జాతర కొరకై విరాళాలు సేకరించడానికి వెళ్లిన వారికి ఒకటే చెప్పారు.నేను పండగకు విరాళాలు ఇవ్వలేను నా జాతి అంతమైపోతుంటే పట్టించుకునే నాథుడ్లులేరాని కాబట్టి నా జాతి కోసం పోరాటం చేసే జేఏసీ నాయకులకు మాత్రమే రూ/-3000 విరాళాలు ఇస్తున్నట్టు ప్రకటించారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా జరుపుకునే మోదకొండమ్మ తల్లి జాతర ఉత్సవాలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏదాది కోటి రూపాయల వరకు ఇస్తుందని. మరల ఉద్యోగుల దగ్గర వేలాది రూపాయలు విరాళాలు సేకరించి ఎఫిషియల్ కు దార దత్తం చేసేటటువంటి పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాబట్టి మీరు ఇచ్చే డబ్బులు ఆదివాసి ఉద్యమాలకు ఆదివాసి జాతి ఉద్యమాలకు ఎవరైతే పోరాటం చేస్తున్నారో వాళ్లకి స్పెషల్గా జేఏసీ వాళ్లకి మీరు విరాళాలుగా ఇవ్వాలని ఆదివాసి జేఏసీ ముక్తకంఠంగా చెప్తుందని కోరారు.ఈ కార్యక్రమనికి జేఏసీ ముఖ్య సలహాదారులు సోనాయి. గంగరాజు గిరిజన ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు ముఖి శేషాద్రి,బోయపల్లి సింహాచలం,వంపూరి గంగులయ్య,బూడిద సుమన్, కురుష ఉమామహేశ్వరరావు, మాధవ రావు బి,ప్రభాకర్ల తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రికి

రూ. లక్ష విరాళం

విశాలాంధ్ర -విశాఖ సిటీ: నగరంలోని లయన్స్ క్యాన్సర్, జనరల్ ఆసుపత్రికి రూ. లక్ష విరాళం లభించింది. మండ పాక సత్యవాణి తన భర్త మండపాక బలరామ స్వామి జ్ఞాపకార్థం ఈ విరాళం అందించారు. ఆసుపత్రిలో వైద్య పరికరాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. ఆమె 2014 లో కూడా ఆసుపత్రికి రూ. రెండు లక్షలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వి. ఉమామహేశ్వరరావు ఆమెకు కృతజ్ఞతలు చెప్పారు.

భద్రతా ప్రమాణాలు మెరుగుపరచడంలో ఆటో యూనియన్లు సహకారం బేష్

స్టిక్కర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-కూర్మన్నపాలెం: భద్రతా ప్రమాణాలు మెరుగుపరచడంలో ఆటో యూనియన్లు సహకరిస్తున్నాయని న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఎస్ఐ లా అండ్ ఆర్డర్ ఎస్ఐ గాజువాకలో భద్రతా ప్రమాణాలు మరింత మెరుగులో భాగంగా గాజువాక 86 ఆటో స్టాండ్ ల వ్యవస్థాపకుడు గొలగాని నాయుడు స్వయం ఆలోచనతో జోన్ 1.2 : గాజువాక పోలీస్ స్టేషన్ పరిధి జోన్ 3 : మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధి జోన్ 4 : న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధి జోన్ 5 : దువ్వాడ, పరవాడ, అనకాపల్లి ఈ 5 జోన్లలో భాగంగా ప్రతి జోన్ లో ఆటోలకు ముఖ్యంగా నంబర్ కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ ఎస్సై మరియు ట్రాఫిక్ ఎస్ఐ చేతుల మీదుగా నేడు ఆ స్టిక్కర్లని ఆవిష్కరించడం జరిగింది. పోలీస్ స్టేషన్లో కేటాయించిన నంబర్స్ కి ఆటో యూనియన్ లో కూడా ఒక నెంబర్ కేటాయించడం వలన భద్రత ప్రమాణ దృష్ట్యా ప్రతి దగ్గర ఆటో యూనియన్ కి ప్రశంసల జల్లు కురుస్తుంది పోగొట్టుకున్న వస్తువైనా దొంగలించబడిన వస్తువైనా ప్రమాదాలకు గురైనప్పుడు సందర్భంలోనైనా ఈ నెంబర్ ద్వారా జోన్లు వారిగా కేటాయించడం వల్ల సులువుగా ఆటోను గుర్తించడం జరుగుతుందని తద్వారా తమ సేవలో నిరంతరం కొనసాగుతున్నాయని ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గొల్ల గాని నాయుడు తెలపడం జరిగింది ఇదే విషయంపై ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ నగరంలో యూని యన్ తరపున ఆటోలు నలుమూలల ఆటో యూనియన్ స్టిక్కర్ తో కేటాయించడం వల్ల పోలీసు వారికి కూడా సహకారం గా ఉంటుందని ఈ సేవ నాతో ప్రారంభించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. లా అండ్ ఆర్డర్ ఎస్ఐ మాట్లాడుతూ యూనియన్ తరపున ఒక యూనిటీని క్రియేట్ చేసుకోవడం వల్ల ప్రతి ఆటో డ్రైవర్ లాభప డతాడని తద్వారా ఐక్యతకు నాంది పలుకుతారని ప్రతి ఒక్కరూ యూనియన్ కి సంఘీభావంగా మెలగాలని స్నేహ పూర్వక బంధాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. యూనియన్ ప్రెసిడెంట్ గొల్లగాని నాయుడు మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరూ సహకారంతో ఈ మంచి కార్యక్రమం చేయడానికి నాంది పలికామని నూతనంగా ఏర్పడిన కార్యనిర్వాహన సంఘం సహకారంతోనే ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతున్నాయని సింధియా మొదలుకొని అనకాపల్లి మొదలుకు పరిసర ప్రాంతాల్లో అందరూ డ్రైవర్లు నా కుటుంబీకులేనని అందరికీ న్యాయం చేయడంలో తన వంతు పాత్ర నిస్వార్థంగా చేయడానికి నేను ముందు ఉంటానని ఆయన అన్నారు అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు, కార్యవర్గ సభ్యులు..యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రెడ్డి శ్రీను సెక్రెటరీ నాగు ,జాయిన్ సెక్రటరీ అప్పారావు , క్యాషియర్ నరేష్ ,మరియు శ్రీనివాస్ ,పాల అప్పలరెడ్డి , దుక్క అప్పలరెడ్డి ,బోండా నాగరాజు , జగదీష్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్6 ప్రమాణాల కోసం ఉత్పత్తి శ్రేణిని ఆధునీకరించిన ఇసుజు మోటర్స్

విశాలాంధ్ర-విశాఖ సిటీ: ఇసుజు మోటర్స్ ఇండియా తమ మొత్తం శ్రేణి పికప్ వాహనాలు ఎస్‌యువీలను ఆధునీకరించడంతో పాటుగా నూతన బీఎస్ 6 ఫేజ్ 2 ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది. తమ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను సమూలంగా ఆధునీకరించడంతో పాటుగా ఎంపిక చేసిన మోడల్స్‌కు నూతన ఫీచర్లను జోడించింది. ఈ ఉత్పత్తులు మెరుగైన శైలి, భద్రత, సౌకర్యం, సమర్థత మరియు ఉద్గార ప్రమాణాలను అందిస్తాయి. ఇసుజు డి మాక్స్ వి క్రాస్ జెడ్ ఫోర్ ఎక్స్ టూ ఏ టీ వేరియంట్ ఇప్పుడు తమ శైలిని మరింతగా పెంచుకుంది. ప్రకాశవంతమైన నూతన రంగు వెలెన్సియా ఆరెంజ్‌ను వ్యక్తిగత వాహన శ్రేణి కలర్ ప్యాలెట్‌కు జోడించారు.ఇసుజు డీ-మ్యాక్స్ రెగ్యులర్ క్యాబ్ మరియు ఎస్-క్యాబ్ మోడల్స్‌లో (యాక్టివ్ సెలెక్టివ్ క్యాటలిస్ట్ రిడక్షన్) ఉంది. దీనిని ఆఫ్టర్ ట్రీట్‌మెంట్ డివైజెస్ సెట్‌కు జోడించారు. దీనిలో ఎల్ ఎన్ టి కూడా ఉంటాయి. ఇవి ప్రభావవంతంగా ఉద్గార వాయువులు మరియు పార్టిక్యులేట్ మ్యాటర్ (పీఎం)ను నిర్వహిస్తాయి. ఇసుజు డీ-మ్యాక్స్ రెగ్యులర్ క్యాబ్ ఎస్-క్యాబ్ మాత్రమే ఈ విభాగంలో ఎలక్ట్రానికల్ నియంత్రించబడిన హాట్ మరియు కోల్డ్ ఈజీఆర్ (ఎగ్జాస్ట్ గ్యాస్ రీసర్క్యులేషన్)ను ఆప్టిమల్ ట్రీట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కోసం కలిగిన వాహనాలుగా నిలిచాయని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర -రాజవొమ్మంగి: గురువారం రాజవొమ్మంగి వచ్చిన షబ్ కలెక్టర్ శుభం బన్సాల్ తో రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి మాట్లాడుతూ హిందు స్మశానవాటికకు స్థలం కేటాయించాలని కోరారు, రాజవొమ్మంగి గ్రామ శివారున ఉన్న వాగు ఒడ్డును గ్రామస్తులు దహన సంస్కారానికి వాడుతున్నారని, వర్షాకాలంలో వాగు పొగుతుండడంతో దహన సంస్కారాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు,

మే 15న అందుబాట్లోకి ఆక్వా స్పోర్ట్స్ ఈత కొలను

పనుల్ని పర్యవేక్షించిన మేయర్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: వచ్చే నెల 15న బీచ్‌రోడ్డులో ఉన్న జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ ఈతకొలను అందుబాట్లోకి వస్తుందని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి స్పష్టం చేశారు. కరోనా అనంతరం ఇన్నాళ్లు ఈత ప్రియులు, క్రీడాకారులకు దూరంగా ఉన్న ఈ కాంప్లెక్సును గురువారం ఆమె చీఫ్ ఇంజినీర్ రవికృష్ణం రాజు, కార్య నిర్వహణ ఇంజనీర్ సుధాకర్ తదితరులతో కలిసి సందర్శించారు. చాన్నాళ్లగా ఈతకొలను అందుబాట్లో లేకపోవడంతో నగర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఇక్కడ కోచింగ్ తీసుకుని క్రీడల్లో పాల్గొనేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. అంతేకాకుండా ఇక్కడ శిక్షణ పొందితే వివిధ స్విమ్మింగ్ పూల్స్ వద్ద కోచ్‌లుగా ఉద్యోగ అవకాశాలు కూడా పొందే అవకాశం ఉంటుంది. అయితే ఇక్కడి యంత్ర పరికరాలు మరమ్మతులకు చేరాయి. దీంతో కొన్నాళ్లగా జరుగుతున్న పనుల్ని మేయర్ పర్యవేక్షించారు. యుద్ధప్రాతిపదికన పనులు ముగించి తక్షణమే ప్రజలకు అందుబాట్లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా మేయర్ ఆదేశించారు. అందుకోసం సిరామిక్ టైల్స్ కోసం రూ.19.20లక్షలతో అంచనా వేశారు. న్యూ ఇన్‌లెట్, ఔట్‌లెట్ పైప్‌లతో పాటు మరిన్ని మరమ్మతుల కోసం రూ.9.60లక్షలు, పాతవి తీసేసి కొత్త వాటిని అమర్చేందుకు రూ.17.60లక్షలు, పెయింటింగ్‌తో పాటు ఫిల్టర్లు మార్చేందుకు మరో రూ.18.65లక్షలు (మొత్తం సుమారు రూ.65లక్షలతో) పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఎలాగైనా ఈ నెలాఖరుకు పనులు పూర్తి చేసి మే 15వ తేదీ నాటికి ప్రజలకు బీచ్‌రోడ్డులో ఉన్న ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సు (స్విమ్మింగ్ పూల్)ను అందుబాట్లోకి తీసుకురావాలని మేయర్ ఆదేశించారు.

తాగు నీరు లేక విద్యార్థుల అవస్థలు

విశాలాంధ్ర - చింతపల్లి: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండ లం పోతనపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గత నెల రోజుల క్రితం చేతి బోరు మరమ్మతులకు గురై నీరు కరువై పాఠశాల విద్యార్థులు గొంతు ఎండుతుంది. స్థానిక ఎంపీడీవో గారికి పాఠశాల ఉపాధ్యాయులు బోరు మరమ్మత్తులపై లిఖితపూర్వకంగా లేఖ అందించిన కానీ పట్టించు కోవడం లేదన్నారు సర్వ శిక్ష అభియాన్ పథకంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేసినా కానీ నీరు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది పాఠశాల విద్యార్థులు ఇంటి నుండి ప్లాస్టిక్ సీసాలలో త్రాగునీరు తెచ్చుకుంటున్నారు కావున అధికారులు చొరవచూపి చేతి పంపు మరమ్మతు చేసి మోటారు ఏర్పాటు చేసి మరుగుదొడ్లకు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

ముత్యాలమ్మ ఉత్సవ సందర్భంగా వాలీబాల్ టోర్నీ

విజయవంతానికి ఫినునివేర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లీగల్ అడ్వైజర్ సుర్ల అప్పారావు పిలుపు

విశాలాంధ్ర-చింతపల్లి : మన్యం ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాన్ని పురస్కరించుకుని వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని ఫినునివెర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లీగల్ అడ్వైజర్ సుర్ల అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17 నుండి 20 వరకు నిర్వహించనున్న ముత్యాలమ్మ ఉత్సవం సందర్భంగా 16, 17 తేదీలలో రెండు రోజులపాటు వాలీబాల్ టోర్నీ నిర్వహించనున్నామని, ఈ క్రీడలలో పాల్గొనేందుకు కేవలం చింతపల్లి మండలంలోని ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 15 లోపు టీమ్ ల యొక్క పేర్లు నమోదు చేసుకో వాలని తెలిపారు. టీమ్ ప్రవేశ రుసుం రూ.500లుగా నిర్ణయించామని, విజేతలకు మొదటి బహుమతిగా రూ.10వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5వేలు అందించనున్నట్లు తెలిపారు. వివరాలకై 8985373650, 9492259766 నంబర్లలో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జనం కోసమే... మనం.. రామన్న..

విశాలాంధ్ర-పాడేరు : జనం కోసం మనం అంటూ రామన్న ముందుకు సాగుతున్నాడు. 2024 లో ఎమ్మెల్యే అభ్యర్థి గా వంతల రామన్న జిల్లాలోని హుకుంపేట మండలం పటం పంచాయతీ అమనగిరి గ్రామం దిసారి వారి వివాహ కార్యక్రమనికి హాజరై నూతన వది వారులను ఆశీర్వదిచిన్న గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీ ముద్దుబిడ్డ వంతల రామన్న ఏగ్రామానికి వెళ్లిన్న జనం నీరజనం జై జై పలుకుతున్నారు. కష్టంజీవి కాబట్టి పేదల కష్టం నీకు తెలుసు.రైతు బిడ్డ కాబట్టి నీకు రైతు కష్టం తెలుసు కాబట్టి నువ్వు తప్పకుండ 2024లో ఎమ్మెల్యే గా గెలవాలని అంటూ ఆ ఆ గ్రామ ప్రజలు రామన్నకు భరోసా ఇస్తున్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు 2014లో ఎం పి, ఎమ్మెల్యే అలాగే 2019లో ఎమ్మెల్యే గెలవటానికి కీలకపాత్ర వహించిన రాజకీయ ఉద్దండుడు కూడా కళ్యాణం, వైసీపీ నాయకులు రాజయ్య, మోజెస్, గ్రామ పెద్దలు బేస్, బాలరాజు, ప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రియల్‌మి నార్జో ఎన్55 ఆవిష్కరణ

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశంలో అత్యంత నమ్మకమైన టెక్నాలజీ బ్రాండ్ రియల్‌మి నార్జో ఎన్ సిరీస్‌లో తన మొట్టమొదటి ఆఫర్‌ను ఆవిష్కరించింది. రియల్‌మి నార్జో ఎన్55 అమెజాన్ ప్రత్యేక స్మార్ట్‌ఫోన్ ఇది. ఫ్లాగ్షిప్-లెవల్ సెన్సార్తో 64 మెగాపిక్సెల్ కెమెరా, 33 వాట్ ఛార్జింగ్ ను అందిస్తుంది. ఇది మూడు ముఖ్యమైన లక్షణాలను అందించే మినీ క్యాప్సూల్ కూడా కలిగి ఉంది. నార్జో ఎన్ సిరీస్ స్టైల్, యుటిలిటీ కలయిక, దాని పుష్కలమైన అత్యాధునిక ఫీచర్లు, స్టైలిష్ డిజైన్, శక్తివంతమైన పనితీరు దీని ప్రత్యేకత. అమెజాన్‌తో నిరంతర షాపింగ్ అనుభవాన్ని నిర్ధారించడానికి, నెక్స్-జెన్ పరికరాలను జెన్-జెడ్ కు తీసుకురావడానికి రియల్‌మి నార్జో కట్టుబడి ఉంది. 33 వాట్ ఛార్జింగ్, 64 మెగాపిక్సెల్ ఏఐ కెమెరాతో రియల్‌మి నార్జో ఎన్ 55 సెగ్మెంట్ మొదటి స్మార్ట్‌ఫోన్, ఇది జెన్-జెడ్ వినియోగదారులకు నమ్మదగిన అనుభవాన్ని అందిస్తుంది.

నవామ కొత్త ఆర్థిక ప్రణాళిక విడుదల

విశాలాంధ్ర-విశాఖపట్నం: హెచ్‌ఎన్1, సంపన్న వర్గాల ఆర్థిక అవసరాలను తీర్చే నువామ వెల్త్ మేనేజ్‌మెంట్ వ్యక్తిగత సంపద విభాగం నువామ వెల్త్ తాజాగా తన ఏయూఏని 5ఎక్స్ మేర, అంటే రూ.2.5 లక్షల కోట్లకు (30 బిలియన్ అమెరికన్ డాలర్లకు) చేర్చే లక్ష్యంతో ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ప్రకటించింది. టైర్ 1 నగరాలకు ఆవల 5 ఏళ్లలో 300 ప్రాంతాలను కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే 3 ఏళ్లలో ఆర్ఎం బలాన్ని 100% పెంచుకోనుంది. 5 ఏళ్లలో భాగస్వామి నెట్‌వర్క్‌ను 5ఎక్స్ పెంచుకోనుంది. నువామా వెల్త్ హెడ్ మరియు అధ్యక్షుడు రాహుల్ జైన్ మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకు, సీఎంఐఈ నివేదిక ప్రకారం భారతదేశం ఈ దశాబ్దం చివరికి 10 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారే క్రమంలో నువామా వెల్త్ వ్యాపారాలు, ప్రమోటర్లు, వినియోగదారులకు సంపద సృష్టి, ఉత్పాదక అవకాశాలను నిజంగా ఊహించడానికి సరైన తెలివితేటలు, దృక్పథాన్ని అందించగలదని తెలిపారు. నువామ వెల్త్ ఒకే ఉత్పత్తి కేంద్రీకృత పంపిణీ ఫ్రాంచైజీ నుంచి పూర్తి స్థాయి సంపద నిర్వహణ విభాగానికి మారింది.

ఘనంగా బంగారుమాంబ పండగ

విశాలాంధ్ర -పరవాద; పరవాడ మండలం గొర్లివానిపాలెంలో బంగారు మాంబ అమ్మవారి పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కానుకలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు. సర్పంచ్ గొర్లి అమ్మలు, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుధు గొర్లి గోపి, ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు తదితరులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్లి రామారావు, వార్డు మెంబర్ పైల అప్పారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రొంగలి నాయుడు, స్థానిక యువకులు గొర్లి శ్రీనివాస్, గొర్లి శివాజీ, గొర్లి గిరిబాబు, కెవి ప్రసాద్, అనకాపల్లి మోహన్, లాలం రవి, దెక్క రాము, మురళి, పైల రాధాకృష్ణ, అనకాపల్లి శివకుమార్, సిహెచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యం

- ఇతర రాష్ట్రాలు, మైదాన ప్రాంతాల వ్యాపారస్తులపై ప్రత్యేక నిఘా
- గంజాయి వ్యాపారస్తుల మాయమాటలకు గిరిజన యువత మోసపోవద్దు?
- చింతపల్లి సబ్ డివిజనల్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివకిషోర్

విశాలాంధ్ర-చింతపల్లి : మన్య ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికి, ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న గంజాయి రవాణా ను అరికట్టడమే లక్ష్యంగా అడుగడుగునా నిఘా ఏర్పాటు చేసామని చింతపల్లి సబ్ డివిజనల్ అదనపు ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. గంజాయి రవాణా నియంత్రణ భాగంగా స్థానిక సి ఐ రమేష్ తో కలసి చింతపల్లి, నర్సీపట్నం ప్రధాన రహదారి లోని బోడ కొండమ్మ కొండ రహదారి వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు

నిర్వహించారు. అక్రమ వ్యాపారాలు చేసే కొంతమంది వ్యాపారులపై నిఘా ఉంచి మన్య ప్రాంతం నుంచి మైదాన ప్రాంతాలకు వారు తరలిస్తున్న పసుపు, తౌడు, కాఫీలు, మిరియాలు తదితర మన్య ప్రాంత దినుసుల మాటున అక్రమంగా తరలిస్తున్న గంజాయి రవణా పై ఉక్కు పాదం మోపేందుకు పోలీస్ యంత్రాంగం కంటి మీద కునుకు లేకుండా ప్రయత్నం చేస్తుంది. ఇందులో భాగంగానే కొండ రహదారిలో (ఘాట్ రోడ్డు లో) అదనపు ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ స్వయంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి మన్య ప్రాంతానికి వచ్చిన కొంతమంది అక్రమ వ్యాపారులు మన్య ప్రాంతంలోని కొంతమంది యువతి, యువకులకు డబ్బు ఎరచూపి ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయిని అక్రమంగా తరలించేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నట్లు తమకు పక్క సమాచారం అందడంతో మంగళవారం తెల్లవారుజాము నుంచి వాహనా తనిఖీలకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అనుమానిత వ్యక్తులను, భారీ వాహనదారుల ఆధార్, గుర్తింపు కార్డులు, వాహనానికి సంబంధించిన పత్రాలను నమోదు చేసి రవాణా చేస్తున్న సరుకులను నిశితంగా పరిశీలించి వదిలిపెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలతో పాటు ఆధార్ కార్డు లేని వ్యక్తులపై ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. మైదాన ప్రాంతం నుంచి మన్య ప్రాంతానికి తరలివచ్చే వివిధ వ్యాపారస్తులు వ్యక్తిగత ఆధార్ కార్డులు, వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు లేకపోతే ఆ వాహనాలను సీజ్ చేస్తామన్నారు. అనంతరం ఇతర రాష్ట్రాలు, మైదాన ప్రాంతాల నుంచి మన్య ప్రాంతంలో వ్యాపారానికి తరలివచ్చే వ్యాపారస్తుల మాయమాటలు నమ్మి గిరిజనులు మర్చిపోవద్దని, పోలీసు శాఖ ద్వారా అందిస్తున్న ఎన్నో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఇప్పటికే ఎంతోమంది గిరిజన యువతి, యువకులు అక్రమార్కుల మాయమాటలకు నమ్మి గంజాయి తరలిస్తూ పట్టుబడి జైలు పాలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు రోడ్డున పడిన పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, అటువంటి పరిస్థితులకు గిరిజన యువతి, యువకులు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

మా నమ్మకం జగనన్నే- జగనన్నే మా భవిష్యత్తు



విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మా నమ్మకం జగనన్నే, జగనన్నే మా భవి ష్యత్తు, కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి మండల నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రేఖపల్లి పంచాయతీ పరిధిలో గల ఉమ్మడివరం గ్రామంలో గురువారం ఇంటింటికి వెళ్లి గత ప్రభుత్వం ప్రస్తుత జగనన్న ప్రభుత్వం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు, నాలుగు సంవత్సరాల పాలనలో సంక్షేమ పథకాలు గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంటివారిని అడిగి డోర్ స్టిక్కర్లు,మిస్డ్ కాల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సచివాలయకన్వీనర్లు,గృహ సారధులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ స్కిల్ డవలప్మెంట్స్ కార్పొరేషన్ ఎండి వి.వినోద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ & జాబ్ ఫెయిర్)బిగాది శ్రీధర్ రెడ్డి
- విశాఖ సిటీ (విశాలాంధ్ర)

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-జి.మాడుగుల:అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నా.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా.... ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యమవుతుందని పాడేరు శాసనసభ్యులు లిశ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి లి అన్నారు. ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత గౌరవనీయులు లిశ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిలి ఆదేశాల మేరకు పాడేరు నియోజకవర్గం జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయతీ నుర్మతి, కరకదాటు, నుర్మతి కొత్తూరు, దానడి కొండ గ్రామాలలో లిజగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్లి మరియు లి గడప గడపకూ మన ప్రభుత్వంలి కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు లిశ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి లి ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వం నుంచి సంక్షేమం పథకాల రూపంలో లబ్ధి పొందుతున్న ప్రతి లబ్ధిదారున్ని కలవడం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాలంటీర్, సచివాలయ వ్యవస్థ పనితీరుపైనా నేరుగా లబ్ధిదారులతో మాట్లాడి అభిప్రాయాలు సేకరించి జగన్మోహన్ రెడ్డి గారి పాలనకు మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బుక్‌లెట్‌లోని ప్రశ్నలను చదివి వినిపించి లబ్ధిదారుల దగ్గర అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామాలలో మొత్తం 252 గడపలను సందర్శించి ప్రభుత్వంపైనా, పార్టీ పైనా అభిప్రాయసేకరణ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు లిశ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి లి మాట్లాడుతూ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించ డంతో పాటు క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరిం చేందుకు గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నేమా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు ఎం తో గా న ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఒక పార్టీ శ్రేణులు ప్రతి గడపకు వెళ్లి పార్టీ పైనా, ప్రభుత్వం పైనా వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడం అనేది ఇదే ప్రథమం అని తెలిపారు. ఇంతకుముందు గాని తర్వాత గాని ఇతర పార్టీలు గాని ప్రభుత్వం గాని ఈ తరహాలో చెయ్యడం సాధ్యం కాదని చెప్పారు. ప్రభుత్వం పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూనే ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్నామని అన్నారు. అనంతరం లిజగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్లి స్టిక్కర్లను ఆయా గృహాల యజమానుల అనుమతితో అంటిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జి.మాడుగుల జెడ్పిటిసి డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కే సత్యనారాయణ , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. గాయత్రి , పిఎసిఎస్ చైర్మన్ ఎస్ . నాయుడు , ఎంపీటీసీ విజయ కుమారి , శ్రీను , సోంబాబు కొర్ర వైస్ ప్రెసిడెంట్ వరలక్ష్మి , మునుగూరు బాలన్న , పాంగిదేముడు అంగ బోయిన బొంజు బాబు ఎంబరి పోతురాజు, గబ్బాడి సన్యాసి దొర, వంపూరు హేమ సుందర్ , కన్వీనర్ ఎల్. కళ్యాణ్, సచివాలయ కన్వీనర్లు వి సూర్యప్రకాష్ నాయుడు, బి. బాలయ్య పడాల్, వి.రమణరావు, పి.రామకృష్ణ, ఎన్. శ్రీనివాస యుడు, కె. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసిత కార్మికుల సమస్యలపై బారీ ఆందోళన

విశాలాంధ్ర-అచ్యుతాపురం: రుసిల్ డెకార్ పరిశ్రమలో లోడింగ్ అన్‌లోడింగ్ ముఠా కార్మికుల సమస్యలు త్వరతగతిన పరిష్కరించకుంటే బారీ ఆందోళన చేపడతామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రొంగలి రాము అన్నారు. యాజమాన్యం మొండి వైఖరి నిరసిస్తూ గురువారం తొమ్మిదవ రోజు పరిశ్రమ ఎదుట వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. భూములు కోల్పోయి స్థానిక పరిశ్రమల్లో కూలీలుగా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్న కార్మికుల పొట్ట కొట్టడం అన్యాయమన్నారు. నిర్వాసితులకు జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం 75 శాతం ఉపాధి కల్పిస్తామని చెబుతూనే, కార్మికుల జీవనోపాది నిలిపివేస్తున్న యాజమాన్యాలపై ఎటువంటి చర్యలు తీసుకోవపోవడం గమనార్హమన్నారు.

మండల కేంద్రంలో గాలివాన బీభత్సం

ఆటోపై కూలిన చింత చెట్టు.. తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో గురువారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. మండల కేంద్రం కొయ్యూరు రాజేంద్రపాలెం సింగవరం గ్రామాల్లో ఈదురుగాలులకు చెట్లు కూలిపడ్డాయి. గురువారం సాయంత్రం ఈదురుగాలితో కూడిన వర్షానికి జనజీవనం స్తంభించింది. రాజేంద్రపాలెంలో ప్రధాన రహదారిపై చింత చెట్టు కూలిపాడటంతో ఉగ్గిన రవికి చెందిన ఆటో పూర్తిగా ధ్వంసం అయింది. గుడ్లపల్లి సెంటర్లో అంబేద్కర్ విగ్రహం పై చెట్లు కొమ్మలు పడటంతో విగ్రహం ధ్వంసం అయింది. సింగవరం దుర్గ గుడి సమీపంలో కొబ్బరి చెట్లు విరిగి పడటంతో అమ్మవారి ఆలయం పాక్షికంగా దెబ్బతింది. ఈదురు గాలులకు ఆలయానికి సమీపంలో గల వసగడుగుల నూకరాజు ఇంటి పైకప్పు రేకులు ఎగిరి పడడంతో సుమారు రెండు లక్షల మేర ఆస్తి నష్టం సంభవించిందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుండి సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని చూపడంతో విలవిలలాడిన ప్రజానికం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈదురుగాలితో కూడిన భారీ వర్షానికి పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి రహదారిపై పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గాలివానలకు జనావాసాల మధ్యన చెట్లు కూలడంతో ప్రజానీకం భయభ్రాంతులను వ్యక్తం చేస్తున్నారు. ఈదురుగాలులకు,చెట్లు కూలి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



విశాలాంధ్ర-పద్మనాభం: మండలంలోని పద్మనాభం పోలీస్ స్టేషన్, సి ఐ సన్యాసినాయుడు ఇచ్చిన సమాచారం మేరకు పూర్ణ మార్కెట్ నుండి మద్ది ఇటుక బట్టీలకు అక్రమంగా సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం ను పద్మనాభం క్రైమ్ ఎస్సై ఆర్ మల్లేశ్వరరావు ఫిర్యాదు మేరకు రైడ్ చేయగా మద్ది జంక్షన్ వద్ద అశోక్ లేలాండ్ దోస్త్ ఏపీ 39 టి యు 6014 అనే మినీ ట్రక్ లో పెరికి వీధి పూర్ణ మార్కెట్ వాస్తవీడు వాస్తవ్యుడు గొర్లె దేవరాజు మరియు భీమిలి పట్నం మండలం తాళ్లవలస గ్రామానికి చెందిన కిలారి అభిషేక్ వాహనంతో పాటు పట్టు వడ్డారు. వాహనంలో సుమారు 1600 కేజీల అక్రమ రేషన్ బియ్యం ఉన్నట్లు వారు పోలీసువారికి తెలియజేశారు. పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

సాయి నగర్ వీధిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం

సర్పంచ్ దురియా పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : మండల కేంద్రం లోని సాయి నగర్ వీధిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన సర్పంచ్ దురియా పుష్పలత. ఈ కార్యక్రమంలో ఎంపీపీ. కోరాబు అనూష దేవి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్. షేక్ మీరా, చింతపల్లి ఎంపీటీసీ సభ్యురాలు దాసరి. ధారలక్ష్మి, మండల కో ఆప్షన్ మెంబర్. షేక్ నాజర్ వల్లి. వైకాపా నాయకులు దాసరి మత్యరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఎంపీపీ రాంబాబు సొంతనిదులతో స్టీల్ గేట్లు

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామ పంచాయతీలో తన సొంత గ్రామమైన మద్ది గ్రామంలో స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు తన తండ్రి అయినటువంటి కీర్తిశేషులు కంటుబోతు పెద్ద సత్యం జ్ఞాపకార్థం స్వగ్రామంలో ఉన్నటువంటి రామాలయంలో ఆలయ రక్షణ మరియు అలంకరణకొసం సుమారు 57 వేల రూపాయల తన సొంత డబ్బులతో ఎంపీపీ రాంబాబు గురువారం స్టీల్ గేట్లు వేయించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుంచి వారం రోజుల పాటు అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర-యలమంచిలి: ముంబయిలో 1944 ఏప్రిల్ 14 న జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది జ్ఞాపకార్థం ఏటా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు యలమంచిలి సర్కిల్ అగ్నిమాపక అధికారి డి.రాంబాబు అన్నారు.ఈ వారం రోజుల పాటు అగ్ని ప్రమాదాలను అరికట్టడానికి ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్,రెసిడెన్షియల్ అపార్ట్మెంట్లు, పాఠశాల, కళాశాలలు, పెట్రోల్ బంక్ లు,ఆసుపత్రులలో అనేక ప్రదర్శనలు ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు.

మజ్జిగ వితరణ ప్రారంభించిన సి.ఐ

విశాలాంధ్ర - చోడవరం : ఏప్రిల్ 13 మానవ సేవే - మాధవ సేవ అను శుభ సంకల్పం తో స్వయం భూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బాటసారులకు, పాదచారులకు ప్రారంభించిన మజ్జిగ వితరణ ఏడవ రోజు కార్యక్రమాన్ని సర్కిల్ సి.ఐ. బి.శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. చోడవరం చుట్టుపక్కల సుమారు 40 గ్రామాలకు పైగా ప్రజలకు వైద్య రంగంలో విశేష సేవలందించిన కీర్తి శేషులు కందర్ప సుందర రామం (శ్రీ సీతారామ నర్సింగ్ హెూం) జ్ఞాపకార్థం వారి కుమారుడు వైద్య దంపతులు కందర్ప లక్ష్మి సౌజన్య శ్రీనివాస్ లు మజ్జిగ వితరణకు ఆర్థిక సహాయం అందించారని ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు తెలిపారు. మండు వేసవిలో బాట సారులకు, ప్రజల దాహార్తిని తీర్చడం కనీస మానవ ధర్మం అని, దాతలు, భక్తులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని వేసవి కాలం పూర్తి అయ్యే వరకు కొనసాగిస్తామని చలపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ.ఒ. ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, స్వయం భూ గౌరీశ్వర దేవాలయం ప్రధాన అర్చకులు కొడమంచిలి శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, బాల గణపతి సేవా సంఘం సభ్యులు, సేవకులు, నేమాల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు జియో ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు

మరమ్మతులు చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

విశాలాంధ్ర - జికెవీధి : జికెవీధి మండలం రింతాడ పంచాయతీ దుచ్చర పాలెం గ్రామంలో గత రెండు రోజులు క్రితం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఆ ఉరుముల మెరుపులకు భారీ పిడుగుపటుకు జియో టవర్ చెందిన ట్రాన్స్‌ఫార్మర్ మాడిపోయింది. దీంతో రెండు రోజులుగా జియో సేవలకు అంతరాయం కలిగింది. విద్యుత్ శాఖ వారుఅప్రమత్తమై మాడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగిస్తూ మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. యధావిధిగా ప్రజలకు జియో సేవలను అందుబా టులోకి రావడం వలన చుట్టుపక్కల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, లైన్‌మేన్ నారాయణమూర్తి, సిబ్బంది, జియో సిబ్బంది ప్రసన్నకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జరిగిపోయిన జీ-20కు టెండర్లు పిలవడం అవినీతికి నిదర్శనం..

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: జీ-20 సదస్సు జరిగిపోయిన తర్వాత, దాని పేరుతో వివిధ పనులు కు టెండర్లు పిలవడం జీవీఎంసీలో కమిషనర్, ఆ నలుగురు షాడో మేయర్లు అవినీతికి పరాకాష్ట అని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. గురువారం మధ్యాహ్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీ-20 అభివృద్ధి పనులు పేరుతో కమిషనర్, మేయర్, షాడో మేయర్లు దోపిడీ చేస్తున్నారని జనసేన మొదటినుంచి ఆధారాలతో వెలుగులోకి పలు అంశాలుగా తీసుకువచ్చిందన్నారు. జీ-20 జరిగిన తర్వాత జీవీఎంసీ కమిషనర్ రాజబాబుకు బదిలీ ఆర్డర్ వచ్చిందని, అయితే పాత తేదీలతో జీ -20 పనులకు ఇప్పుడు టెండర్లు పిలవడం విడ్డూరంగా ఉందన్నారు. పి ఎల్ ఎన్ సి కి సంబంధించి 4 టెండర్లు, హార్టికల్చర్ 5 టెండర్లు మొత్తంగా 9 టెండర్లను ఈ నెల 10న పిలిచి 13న టెండర్ క్లోజింగ్ డేట్ ప్రకటించారన్నారు. అయిపోయిన పనులకు ఇప్పుడు టెండర్లు పిలవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే వీరికి కావలసిన అనుచరులు పనులు చేపట్టగా, కొన్ని చేపట్టలేదన్నారు. ఈ తొమ్మిది టెండర్ల విలువ 96 లక్షల రూపాయలని, ఈ టెండర్లు ఏ కాంట్రాక్టర్లకు వస్తాయో జనసేన చెప్పగలదని తెలిపారు. జీ -20 టెండర్ లో ఎవరిని పాల్గొనకుండా బెదిరింపులకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. బినామీలతో పనులు చేపట్టి కోట్ల రూపాయలు కొల్ల గొట్టారంటానికి ఇదే నిదర్శనం అని స్పష్టం చేశారు. హార్టికల్చర్ లో టెండర్లు ప్రకాష్ అనే వ్యక్తికి, పి ఎల్ ఎన్ సి లో రవీంద్రనాథ్ అనే వ్యక్తికి కట్టబెట్టారని తెలిపారు. ఏపీ అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ కు నగర సుందరీకరణలో భాగంగా పచ్చని చెట్లు కోసం రూ.31 కోట్లు శాంక్షన్ అయిందని, అందులో రూ.4 కోట్లను ఇప్పటి వరకు ఖర్చు చేశారని, ఇంకా రూ.27 కోట్ల పనులు జరగాల్సి ఉందని, దీనికి హార్టికల్చర్ పేరుతో టెండర్లు పిలవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర చరిత్రలో టెండర్లు లేకుండా పనులు చేసిన ఘనత రాజబాబుకు దక్కుతుందన్నారు. బీచ్ రోడ్లోని పనులకు పిఎల్ఎన్ఎస్ వర్కులను రాంబాబు, సీతారామ్ అనే వారికి కట్టబెడుతున్నారని, హార్టికల్చర్ అధిపతి దామోదరరావు డిడిహెచ్ స్థాయికి దొడ్డిదారిలో ఎదగారన్నారు. హార్టికల్చర్ లో అవినీతి జరుగుతుందని విజిలెన్స్ అధికారి స్వరూపారాణి, దామోదర్ పై రీజెండర్ కమిషనర్ కు అందజేశారన్నారు. పి ఎల్ ఎన్ సి, ఆర్టికల్చర్ కాకుండా పెయింటింగ్ కాంట్రాక్టులో కల్చర్ స్టూడియో పాల్గొని తక్కువ ధరకు చేస్తామన్నా కాంట్రాక్ట్ ఇవ్వలేదన్నారు. జీ-20 కాంట్రాక్ట్ వర్కులపై ఏ విధంగా టెండర్లు ఇచ్చారనే దానిపై జనసేన ఆర్టిఏ పెట్టింది అన్నారు. రాజాబాబు కోట్ల రూపాయలను వారి దాయాదులకి, అధికార పార్టీ వారికి బిల్లుల రూపంలో చెల్లించేసి, ఆమోదింప చేశారన్నారు. జి-20 సదస్సు పనులకు కాంట్రాక్టర్ల నుండి పేరుతో 5 శాతం కమీషన్ తో పాటు, రూ.100 కోట్ల మేరకు అవినీతి జరిగిందన్నారు. 98 కార్పొరేటర్ల పరిధిలోని జి20 పనులపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరో జనసేన కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ 98 వార్డుల్లో అభివృద్ధి చేయకుండా, జీ-20 పేరుతో ఒక దగ్గరే పనులు చేపట్టడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. కౌన్సిల్ లో జీ-20 సదస్సుకు డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నుండి వస్తాయని చెప్పి, జీవీఎంసీ డబ్బులు ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. వాస్తవాలు బయటపెట్టిన మూర్తి యాదవ్ పై కమిషనర్ అనుచిత వ్యాఖ్యానాలు చేయడాన్ని ఖండించారు. వెంటనే కమిషనర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జన సైనికులు శ్రీనివాస పట్నాయక్, తెలుగు అర్జున్, బంటు రవి, గౌరీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

21 న పెన్సన్ అదాలత్ జిల్లా ఖజానాదికారి ఆర్ ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-జీకే వీధి: ఈ నెల 21న పాడేరు కలక్టరేట్ సమావేశ మందిరంలో పెన్సన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఖజానాదికారి ఆర్. ప్రసాద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న పెన్షన్ కేసులు, జిపిఎఫ్ కేసులను సమీక్షించి, పరిష్కరించేందుకు వీలుగా ఈ పెన్సన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా అధికారులు సమర్ధవంతంగా, నాణ్యమైన సేవలు సకాలంలో పింఛనుదారులకు జిపిఎఫ్ చందాదారులకు అందించుటకు డిడిఓలకు అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నుండి విచ్చేసే ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ అవగాహన కల్పిస్తారని డిటిఓ వివరించారు. ఆ రోజు ఉదయం 10:00 నుండిసాయంత్రం 05:00 వరకు జరుగు ఈ అవగాహనా సదస్సును డిడిఓలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా జిల్లాకు చెందిన పింఛనుదారులు వారి కుటుంబ పెన్షనర్లు పెన్సన్, జిపిఎఫ్ కు సంబంధించిన ఫిర్యాదులు, వాటి పరిష్కారానికి పెన్షన్ అదాలత్ కు హాజరుకావచ్చునని డిటిఓ సూచించారు. పింఛనుదారులు ఫిర్యాదు సమర్పించేటప్పుడు వారి పేరు, పదవీ విరమణ చేసిన సమయములో వారి హెూదా, పెన్సన్ పేమెంట్ ఆర్డర్ నంబర్, బ్యాంక్ వివరాలు, పదవీ విరమణ తేదీ మరియు చిరునామాను టెలిఫోన్ నంబర్లతో సహా సమర్పించాలని, పెన్సన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు మరియు బ్యాంకుపాస్ బుక్ ప్రతి జత చేయాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

కొత్తపాలెం జంక్షన్ లో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-యలమంచిలి రూరల్ : ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో అవసరమని మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా అన్నారు.యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం జంక్షన్ లో గురువారం నాడు ఆర్ట్ ఆఫ్ లివింగ్, కొత్తపాలెం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ లు అరేపు గుప్త, బెజవాడ నాగేశ్వరరావు,స్థానిక కౌన్సిలర్ రాపేటి సంతోష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ముందుగానే ప్రారంభమైన ఎండల కారణంగా వడగాల్పులు పెరగడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ప్రారంభిస్తే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ గంగాధర్, గ్రామ పెద్దలు భాస్కర్, దేవాలయ కమిటీ చైర్మన్ గణేష్, వీఆర్వో మంగపతి రావు, గ్రామస్తులు జోగేశ్వరరావు, లక్ష్మణరావు, శ్రీను, నాగు, నాగు, రమణ పాల్గొన్నారు.

ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి డిమాండ్

విశాలాంధ్ర-పరవాడ; జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యంచేసే చర్యలు విరమించి కార్మికుల పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. వెన్నెలపాలెంలో ఉపాధి కూలీలు గురువారం సీటు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి కేంద్రం బడ్జెట్లో ఏడాదికి రెండు లక్షల నలభై వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 రోజులు పని కల్పించి రోజుకి రూ.600 కూలి ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్, గుణపం, పార, తట్టకి, తాగునీటికి పాత పద్ధతుల్లోనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. మస్టర్ కూడా పాత పద్ధతుల్లో కొనసాగించి స్లే షిప్పులు ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో టెంట్లు, మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని గనిశెట్టి కోరారు.

రేవిడి పీహెచ్‌సీలో పుస్తక నిక్షిప్త కేంద్రం

విశాలాంధ్ర-పద్మనాభం: మండలంలోని గురువారం రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా పుస్తక నిక్షిప్త కేంద్రం ఘనంగా ఏర్పాటు చేశారు జిల్లా గ్రంథాలయ సంస్థ వారి నో సంప్రదించి స్థానిక సేవా సంఘాల వారు మరియు ప్రజా ప్రతినిధులు జిల్లా గ్రంథాలయ శాఖ వారికి పద్మనాభం మండలంలో ఉన్నటువంటి సుమారు 6 కిలోమీటర్ల దూరంలో గ్రంథాలయం ఉండటం వల్ల రేవిడి చుట్టుపక్కల 20 మారుమూల గ్రామాలు నిరుద్యోగవి యువత పోటీ పరీక్షలకు సిద్ధమైన వరకు పద్మనాభ గ్రంథాలయం దూరంగా ఉండటం వల్ల అందుబాటులోకి పుస్తకాన్నిక్షేప్త కేంద్రాన్ని స్థానికులు ఏర్పాటు చేయడం జరిగినది అందుబాటులో ఉన్న ఈ పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని అందరూ వినియోగించుకోవాలని గ్రామంలోని ప్రజాప్రతినిధులు సహాయక సంఘాలు వారు తెలియజేశారుశ్రీ శ్రీనివాస యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ కోన రమణ , ఎంపిటిసి సీర సూరప్పడు సహకార తో రేవిడిలో పుస్తక నిక్షిప్త కేంద్రం ఏర్పాటు చేయడం సాధ్యమైనది. బీడీసీ ఏర్పాటు కావడంలో సంఘం అధ్యక్షులు ఇంద్రరావు కృషి ఎనలేనిది.కార్యక్రమానికి వచ్చిన నాయకులు మజ్జి శంకర్ , ఉప సర్పంచ్ శీర సూర్యనారాయణ,మరగడ అప్పారావు , ఆవాల గంగరాజు , సెక్రటరీ మల్లేశ్వరరావు , బాపిరాజు, పద్మనాభం శాఖ గ్రంథాలయం అధ్యక్షులు నాగరాజు , సంఘం అధ్యక్షులు ఇంద్రరావు ,ఉపాధ్యక్షులు చిరంజీవి, సంఘ సభ్యులు, టీచర్ హెల్త్ గ్రూప్ అధ్యక్షులు మరగడ రామకృష్ణ తదితరులు హాజరయ్యారు.

గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం ప్రారంభం (35)

విశాలాంధ్ర-పాయకరావుపేట: స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలో నూతనంగా రూ. 61 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం లను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ప్రారంభించారు. అనంతరం పట్టణంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంక సూర్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పట్టణ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పల్లెల మణికంఠ స్వామి, ఎంపిటిసిలు కొంతం నరేష్, ఇసరపు సత్యనారాయణ, గారా ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ, అశోక చక్రవర్తి, కొంకిపూడి రామకృష్ణ, ఎంపీడీవో సాంబశివరావు, తహసిల్దార్ జై ప్రకాష్, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణ, సంక్షేమమే పోలీస్ శాఖ బాధ్యత

సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం : సీఐ అశోక్‌కుమార్

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని లక్కవరపు పేట పంచాయతీ తూరుమామిడి గ్రామంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం ను సి ఆర్ పి ఎఫ్ 234 బెటాలియన్ ఏ కంపెనీ గురువారం నిర్వహించింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రజల రక్షణకై పోలీసు శాఖ ఎల్లప్పుడూ పనిచేస్తుందని, ఏవైనా సమస్యలు ఉన్నా, ఎప్పుడైనా తమను సంప్రదించవచ్చని, గంజాయి పంట జోలికి పోవద్దని వాటికి బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలలో ప్రజలకు చీరలు, వంట పాత్రలు, గొడుగులు, పుస్తకాలు, టీ షర్టు వాలీబాల్, క్రికెట్ కిట్లను స్థానిక ఎస్సై, సిఆర్పిఎఫ్ జవాన్లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఖలీల్, జీకే వీధి ఎస్సై అప్పలసూరి, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

జెసి ఎం.జాహ్నవి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : అనకాపల్లి సంయుక్త కలెక్టర్ గా ఎం. జాహ్నవి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు ముందుగా జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు. చార్జి తీసుకున్న వెంటనే డిఆర్ఓ ఆమెకు అనకాపల్లి జిల్లా ప్రొఫైల్ ను అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో, జిల్లాలో ఎంతమంది తాసిల్దార్లు ఇతర సిబ్బంది పనిచేస్తున్నారు, ఎన్ని ఖాళీలు ఉన్నాయి అని ఆరాతీశారు. తరువాత కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులతో మాట్లాడారు. జిల్లా అధికారుల సంఘం తరపున సిపిఓ జి.రామారావు తదితరులు, జిల్లా పౌర సరఫరాల అధికారి కళ్యాణి ఇతర సిబ్బంది, ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్డీవో చిన్నికృష్ణ, ఏవో శ్రీనివాసరావు, ఎస్ డి సిలు అనిత, జ్ఞానవేణి, డిపిఆర్ఓ సాయిబాబా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, డిపిఓ శిరీష రాణి ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటరమణ ఉన్నారు.

నేడు పెదబయలు అంబేద్కర్ ఆవరణలో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

జేఏసీ నాయకులు మర్రిచెట్టు పోతురాజు పిలుపు!



విశాలాంధ్ర-పెదబయలు :గత నెల 24న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బోయవాల్మీకి బెంతు ఒరియా సామాజిక తెగలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని, ఉపసంహ రించుకోవాలని మార్చి 31న జేఏసీ ప్రజాసంఘాలు అఖిలపక్ష నేతల ఆధ్వర్యంలో మన్యం బందు జరిగిన విషయాలు తెలిసిందే,ఈ నేపథ్యంలో ఆదివాసి ఎమ్మెల్యేలు ఏడుగురు ఎంపీ ఎస్టి కమిషనర్ చైర్మన్ తమ యొక్క వైఖరి నేటి వరకు తెలియపరచ పోవటంతో పాటు పాలకపక్షాన్న కొమ్ముకాస్తున్నారని ధ్వజమెత్తారు. ఇటువంటి నీచాన్ని గిరిజన సమాజం సహించబోదని ఈ నేపథ్యంలో ఆదివాసి ప్రజానీకం న్యాయపోరాటానికై, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున ఉద్యోగ,ఉపాధ్యాయ కార్మిక విద్యార్థి మేధవులతో నిరసన కార్యక్రమం చెపట్టు తున్నట్లు పిలుపునివ్వడం జరిగింది. యవ్వన్మాంది ఆదివాసులు పెద్ద ఎత్తున కదలివచ్చి నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలనీ కోరారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం నిత్యం కృషి

అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

విశాలాంధ్ర-హుకుంపేట: పేదప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా మండలం లోని గూడ,లక్కేపుట్టు గ్రామల్లో గు రువారం సందర్శించారు. ఈనేప ధ్యంలో 156గడపకు వెళ్లి సంక్షే మ పథకాలపై అడిగి తెలుసుకు న్నారు. నా యకులు,సచివాలయం కన్విన ర్లు,గృహా సారధుల తో కలిసి ఇంటిం ట వెళ్లి పథకాల వివరాలు తెలుసు కుం టు సేకరించారు. ఇంటిపై స్టిక్కర్లు అంటిం చారు. గ్రామం లో మంచినీరు, సీసీ రోడ్ల సమస్యలు పరిస్కారించా లని గిరిజనులు కోరగా కొద్ది రోజుల్లో సమస్య పరిస్కారానికి కృషి చేస్తాన నిహామి ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సిఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో గిరిజ నుల కు సంక్షేమ ఫలాలు అందుతున్నా యని గతంలో ఇలాంటి పాలన ఎ ప్పుడు జరగలేదని అన్నారు.గ్రామ ల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలు కొద్ది రోజుల్లో పరిస్కా రమ వుతాయ న్నారు.ప్రజా సమస్యలు తెలుసుకుని పరిస్కారించడా నికే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రభుత్వం ఏ ర్పాటు చేసిందన్నారు. ఈకార్యక్ర మంలో జడ్పిటీసీ సభ్యుడు రేగం మ త్యలింగం, జిల్లావాణిజ్యా విభాగం అధ్యాక్షుడు ఒంటుబు సామ్యేల్, వైస్ఎంపిపి ప్రియంక మాజీ ఎంపిపి బత్తిరి రవిప్రసాద్, నాయకులు భూ షణ్,కోటిబాబు,సచివలయం సిబ్బంది పాల్గోన్నారు.

బాత్రూంలోనూ జగన్ స్టిక్కర్లు

నవ్విపోతున్న జనం



విశాలాంధ్ర-దేవీపట్నం: వైసిపి నాయకులు కార్యకర్తలు చేష్టలు పిచ్చి పీక్ఎ కు వెళ్లినట్టు అన్పిస్తుంది. ఇంటింటి ప్రచారంలో మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లు అంటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బాత్రూం లను సైతం వదిలి పెట్టక పోవటం జనం నవ్వి పోతున్నారు.ఎ న్నికలు దగ్గర పడుతున్న తరుణంలో రాబోయే ఎన్నికలలో ఎలాగైనా గెలవాలనే వై ఎస్సార్ పార్టీ ఆదినాయకత్వం యోచిస్తుంది. అందుకు తగినట్టుగా కార్యాచరణను రూపోందిస్తుంది. ఇందులో భాగంగా గడప గడపకు మన ప్రభుత్వం, పెన్షన్ పెంపు సంబరాలు, మూడో విడత ఆసరా పథకం సంబరాలు తో సభలు సమావేశాలు నిర్వహిస్తుండగా మరో పక్క గ్రామ సచివాలయం కన్వీనర్ లను నియమించి గృహసారధులు కార్యకర్తలతో వాలంటీర్స్ ను ఉపయోగించుకుంటూ నాలుగేళ్లలో చేసిన అభివృద్ధిని ఇంటింటికి తిరిగి ప్రచారం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఆ కుటుంబంలో చేపట్టిన సంక్షేమము ను వివరిస్తూ ఇంటికి స్టిక్కర్ అంటించే పనిని వైసీపీ నాయకులు చేపడుతున్నారు. విశేషమేమిటంటే స్టిక్కర్లు అంటింపు కు బాత్ రూమ్ లను సైతం వదిలి పెట్టక పోవటం గమనార్హం. ఇదే ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశం గా మారింది. పోలవరం ముంపు గ్రామాల్లో నిర్వాసిత కుటుంబాలు స్టిక్కర్ల అంటింపుకు ససేమిరా అంటున్నట్టు తెలుస్తోంది. పెన్షన్ ల కుదింపు విద్యుత్ చార్జీల పెంపు నిత్యావసర సరుకులు ధరలు పెరుగుదలతో ప్రజా వ్యతిరేక విధానాలు వైసిపి పాలనకు ప్రతికూల అంశాలు గా మారనున్నాయనే విషయం ప్రజల్లో విన్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఏజెన్సీ లో గిరిజనులకు వ్యతిరేకంగా అసెంబ్లీ లో చేపట్టిన బోయ బెంతు వాల్మీకి కులాలను ఎస్టీ లో చేర్చుతు చేపట్టిన తీర్మానాం తో మన్యంలో వై సి పి కి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ఏది ఏమైనా బాత్ రూమ్ లకు స్టిక్కర్లు అంటించతాన్ని ప్రస్తుతం విమర్శలకు వేదికగా మారింది.